# విశాల భారతి

తెలుగు దినపత్రిక

03-12-2025

www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 333




## సరే.. చర్చిద్దాం..!

- ఎస్ఐఆర్‌పై చర్చ కోసం పార్లమెంట్ పదేపదే వాయిదా
- నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- విపక్ష పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించింది
- మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వెల్లడించారు
- 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో చర్చ జరపాలని డిమాండ్
- బిహార్ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్‌పై కిరణ్ విమర్శలు
- ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి

03

## ప్రభుత్వ ఉద్యోగులకు పరీక్ష

- తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు కంప్యూటర్ పరీక్ష తప్పనిసరి
- ఈ మేరకు ప్రభుత్వం జీఓ నెం. 237 జారీ చేసింది
- టైపిస్టులు, అసిస్టెంట్లు సహా పలు విభాగాలకు ఈ నిబంధన
- పరీక్షలో ఉత్తీర్ణత సాధించకపోతే చర్యలు తీసుకునే అవకాశం
- కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన వారిపై ఫోకస్
- డిజిటల్ పాలనను పటిష్ఠం చేయడం కోసమే ఈ నిర్ణయం
- గతంలో క్రమశిక్షణ చర్యల పేరిట ఉపాధ్యాయులపై తీవ్ర చర్యలు

02



## బీఆర్ఎస్ ఆందోళన పథం

రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమైంది
హిల్ట్ పాలసీని అడ్డుకోవాలని నిర్ణయించింది
కేటీఆర్ నిజనిర్ధారణ బృందాలను నియమించారు
విలువైన భూములను ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆరోపణ
ప్రైవేట్ వ్యక్తులకు ఎలా ధారాదత్తం చేస్తారని మండిపడ్డారు
భూ కుంభకోణంపై నిజ నిజాలను ప్రజలకు తెలియజేస్తాం

03





భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన చోటే.. తెలంగాణ ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టుకున్నాం అని తెలిపారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న వేళ ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందం ఇచ్చిందన్నారు. తెలంగాణ కలను ఆకాంక్షను నెరవేర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ అని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాంటి వ్యక్తి పేరు పెట్టడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ పేరు ఎక్కడా పెట్టకముందే యూనివర్సిటీకి ఆయన పేరును తెలంగాణ ప్రభుత్వం పెట్టింది అని చెప్పారు. మొట్టమొదట తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడిందే భద్రాద్రి కొత్తగూడెంలో అని రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు.

# ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట..!

మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి సీఎం శంకుస్థాపన
తెలంగాణ ఇచ్చిన మాజీ ప్రధాని పేరు పెట్టుకున్నామన్నారు
తెలంగాణ కలను నెరవేర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగే
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అభివర్ణించారు
సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం
భద్రాద్రి రామయ్య సాక్షిగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేస్తాం
సర్పంచ్ ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు
పదేళ్లపాటు ప్రభుత్వానికి అండగా నిలబడాలని తెలిపారు

02





## అంతా ఢిల్లీ దయ

- కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో బ్రేక్‌ఫాస్ట్ డిప్లమసీ
- ఈ ఘటనలు తరచూ జరగడం సంచలనంగా మారింది
- ఇటీవలే కర్ణాటక సీఎం డిప్యూటీ సీఎంకు బ్రేక్ ఫాస్ట్
- తాజాగా సీఎం డిప్యూటీ సీఎంకు బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు
- లెక్క ప్రకారం సీఎం పగ్గాలను డీకే అందుకోవాల్సి ఉంది
- సీఎం పదవి కోసం ఇద్దరు నేతల మధ్య పోటీ ఉంది
- సీఎం పోస్టుపై సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు
- హైకమాండ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడే డీకేకి సీఎం పదవి

03

## సమ్మిట్ అదిరిపోవాలి

- ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది
- ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు
- డిసెంబర్ 5వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశాలు
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీలను ఆహ్వానం
- ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్" ఏర్పాట్లను పరిశీలన చేయడానికి ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఫ్యూచర్ సిటీలోని సమ్మిట్ వేదికను సందర్శించారు.

మిగతా 2లో..

## పవన్.. గెట్‌ఔట్ ఫ్రం తెలంగాణ

- గోదావరి జిల్లాలకు తెలంగాణ దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- ఈ వ్యాఖ్యలపై టీ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు
- వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు
- పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని అన్నారు
- ఉమ్మడి ఏపీలో తాము ఎంతో నష్టపోయామన్నారు
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం

02





## రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తాం

- తెలంగాణ ఫ్యూచర్ సిటీ నిధులు వ్యవహారం
- నిధులు ఇవ్వకపోతే బీజేపీని భూస్థాపితం చేస్తానన్న సీఎం
- ఈ వ్యాఖ్యలపై రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం
- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు
- కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని వివరించారు
- సీఎం హిందూ దేవుళ్లను కించపరుస్తున్నారని అన్నారు

03

## రేవంత్ సర్కార్ తీరు మారదా..?

గద్వాల జిల్లాలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం
సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు
ఇటీవలే కర్ణాటక సీఎం డిప్యూటీ సీఎంకు బ్రేక్ ఫాస్ట్
ఒక విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వెల్లడించారు
అల్పాహారంగా ఉప్మా అందించగా.. పురుగులు వచ్చాయి
గుర్తించిన వార్డెన్ ఉప్మాను పారవేయించారు
అరగంట తర్వాత విద్యార్థులకు కడుపునొప్పి, వాంతులు
ఈ ఘటనపై కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు
కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకోవటం లేదని ఫైర్ అయ్యారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన కలకలం సృష్టించింది. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులను హుటాహుటిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, వీరిలో ఒక విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటన ప్రభుత్వ వసతి గృహాల నిర్వహణపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తింది. విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం వారికి అల్పాహారంగా ఉప్మా అందించారు. ఆ ఉప్మాలో పురుగులు వచ్చాయని విద్యార్థులు గుర్తించి వెంటనే ఆ విషయాన్ని హాస్టల్ వార్డెన్‌కు తెలిపారు. వార్డెన్ ఉప్మాను పారవేయించినప్పటికీ.. విద్యార్థులు ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అయితే, పాఠశాలకు వెళ్లిన అరగంట తర్వాత విద్యార్థులకు కడుపునొప్పి, వాంతులు మొదలయ్యాయి. దీంతో వెంటనే పాఠశాల సిబ్బంది స్పందించి అస్వస్థతకు గురైన విద్యార్థులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఉండవచ్చని వైద్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

మిగతా 2లో..

# పవన్.. గెట్‌ఔట్ ఫ్రం తెలంగాణ

- గోదావరి జిల్లాలకు తెలంగాణ దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- ఈ వ్యాఖ్యలపై టీ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు
- వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీరియస్ కామెంట్స్ చేశారు
- పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని అన్నారు
- ఉమ్మడి ఏపీలో తాము ఎంతో నష్టపోయామన్నారు
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

గోదావరి జిల్లాలకు తెలంగాణ దిష్టి తగిలిందంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవలే చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయన చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా పవన్ కామెంట్స్ పై తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ సీరియస్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసి తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు.

పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. మాజీ మంత్రి పేర్ని నాని పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందించారు. ఆయన డిప్యూటీ సీఎం హోదాలో మాట్లాడారా లేక.. మాంత్రికుడిలా మాట్లాడారా అంటూ విమర్శలు గుప్పించారు. "పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో అన్నారా లేక క్షుద్ర పూజలు చేసే మాంత్రికుడి హోదాలో ఆ మాటలు అన్నారా. డిప్యూటీ సీఎం అయితే గనుక.. శాస్త్రవేత్తలను పిలిపించి కొబ్బరి చెట్లకు వచ్చిన వ్యాధి గురించి పరిశోధన చేయించి.. విరుగుడుకు మందు కనుక్కుని వాటిని బతికించాలి. అలా కాకుండా మాంత్రికుడిలా గా వారి దిష్టి తగిలింది.. వీరి దిష్టి తగిలింది అనడం ఏమిటి? నిజంగా దిష్టి తగిలేటట్లు అయితే జనం సొమ్ముతో విమానాలు ఎక్కి తిరుగుతున్న మీరు ముగ్గురు (చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేష్) పడిపోవాలి కానీ.. కొబ్బరి చెట్లు ఎందుకు పడిపోతాయి?. తెలంగాణ ఏపీతో పోటీపడి వరి, ఉద్యానవన పంటలు పండిస్తోంది. మిగతా రాష్ట్రాలు కూడా ఇలాగే ఉన్నాయి. ఇంత టెక్నాలజీ మారిపోయిన తర్వాత కూడా పరిపాలన చేతగాక.. చేతబడులు, మంత్రాలు అని మాట్లాడటం ఏమిటి?" అని పేర్ని నాని విమర్శలు గుప్పించారు.



పవన్ కల్యాణ్ పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ఉన్న అక్కసు ఏంటో రాజోలు లో చేసిన వ్యాఖ్యలతో బయట పడిందన్నారు. "సినిమాలు షూటింగ్ లు చేసుకోవడానికి, సినిమాలు నడిపించిపోవడానికి, వాళ్లు అభివృద్ధి చెందడానికి తెలంగాణ అవసరం. కానీ తెలంగాణ ప్రాంతమంటే ఎంత వివక్షనో ఇప్పుడు బయట పడింది. ఎర్ర జెండా నుండి కాషాయం జెండాకు మారినట్టు, తెలంగాణ పై పవన్ వైఖరి అలానే మార్చాడు. తెలంగాణ ప్రజలను, తెలంగాణ ప్రాంతాన్ని అగౌరవ పరిచేలా ఏపీ డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు చేయడం బాధాకరం. వెంటనే తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి, అసలు ఈ ప్రాంతమే వద్దనుకుంటే తెలంగాణ వదిలి ఏపీలోనే ఉండాలి. పవన్ కల్యాణ్ తెలంగాణ విషయంలో తన వైఖరి మార్చుకోకపోతే ఆయన సినిమాలు తెలంగాణలో ఆడవు" అని బల్మూరి వెంకట్ హెచ్చరించారు.

ఇటీవలే మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా పవన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ వాళ్ల నరదిష్టి తగిలింది అని మాట్లాడినందుకు ఇక్కడి ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలది నరదిష్టి అయితే... హైదరాబాద్ లో ఉన్న ఆస్తులను అమ్ముకొని విజయవాడ వెళ్ళిపో అంటూ సీరియస్ అయ్యారు. మొత్తంగా కోనసీమ జిల్లాల పర్యటనలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. రాష్ట్ర విడిపోవడానికి కారణం గోదావరి జిల్లాల పచ్చదనమే అని... తెలంగాణ వాళ్ల దిష్టి తగిలిందంటూ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై టీ కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో స్పందిస్తూ వార్నింగులు ఇస్తున్నారు.



## రేవంత్ సర్కార్ తీరు మారదా..?

**(మొదటిపేజీ తరువాయి)**

ఈ ఫుడ్ పాయిజన్ ఘటనపై తెలంగాణ జాగృతి చీఫ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రంలో నిత్యం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, మరోవైపు విద్యార్థుల ఆత్మహత్యలు కూడా ఆవేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. ఇన్ని జరుగుతున్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని.. తీరు మార్చుకోవటం లేదని ఫైర్ అయ్యారు. గద్వాల ఎస్టీ సంక్షేమ హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనాన్ని, పేదింటి బిడ్డలంటే లెక్కలేనితనాన్ని బయటపెట్టిందని కవిత విమర్శించారు. విద్యాశాఖ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే ఉన్నప్పటికీ.. ఆయన ఇలాకాలోనే వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం సిగ్గుచేటని కవిత ఆక్షేపించారు.

కొన్ని నెలల క్రితం మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలం దామరవంచ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. గురుకుల పాఠశాలలో చదువుతోన్న 16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో.. అందులో నలుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ పాఠశాలలో మొత్తం 500 మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. గురువారం సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ ఇచ్చే సమయంలో బొబ్బర్లు పెట్టారు. అవి తిన్న విద్యార్థులు.. గత అర్ధరాత్రి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో వాంతులు, కడుపునొప్పి, విరోచనాలు కావడంతో.. తీవ్ర అస్వస్థతకు వారు గురయ్యారు. దీంతో పాఠశాలలోని ఏఎన్ఎం వెంటనే మందులు ఇచ్చింది. అయితే 16 మందిలో నలుగురు పరిస్థితి కొంత తీవ్రంగా మారడంతో.. వారిని గూడూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ఆసుపత్రికి చేరుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం కోసం.. డైటా ఛార్జీలను 40 శాతం మేర పెంచామన్నారు. అయినా సిబ్బంది తీరు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో వారికి నాణ్యమైన విద్య పెట్టాలని సిబ్బందికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ సూచించారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ మాజీ ఎంపీ మాలోత్ కవిత స్పందించారు. ఈ కాంగ్రెస్ ప్రభుతం ఏర్పడిన ఫుడ్ పాయిజన్ సంఘటనలు చాలా చోటు చేసుకున్నాయని మండిపడ్డారు. చిన్నారుల భవితకు బాటలు వేయాల్సిన ఈ ప్రభుత్వం నరకానికి బాటలు వేస్తోందని విమర్శించారు.

## ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట..!





**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అభివర్ణించారు. ఖమ్మం జిల్లాలో సీతారామ సహా ఇతర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలోని ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించాం అని తెలిపారు. భద్రాద్రి రామయ్య సాక్షిగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి దారిలో పూర్తి స్థాయిలో నడిపించే బాధ్యత తనదే అని సీఎం హామీ ఇచ్చారు. మంచి ప్రభుత్వం ఉంటే ప్రభుత్వానికి అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు.

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందలాది ఎకరాలను రైతులు ఇచ్చినా, ఉద్యోగాలు మాత్రం ఇతర ప్రాంతాల వారికి ఇవ్వడంతోనే తెలంగాణ ఉద్యమం పాల్వంచలోనే ప్రారంభమైందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ విధంగా తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ప్రాంతం కొత్తగూడెం అని ఆయన అన్నారు. విద్య మాత్రమే తెలంగాణను ఉన్నతస్థానంలో నిలబెడుతుందని, అందుకే తమ ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. దేశంలో ఆకలి కేకలను చూసి ప్రపంచంతో పోటీ పడాలనే లక్ష్యంతో తొలి ప్రధాని నెహ్రూ గొప్ప గొప్ప యూనివర్సిటీలను ప్రారంభించారు. అలాగే, నెహ్రూ దేశంలో ఆహార ఉత్పత్తులను పెంచడానికి బాక్రానంగల్ నుంచి శ్రీశైలం, నాగార్జున సాగర్ వరకు అనేక ప్రాజెక్టులను కట్టించారని సీఎం గుర్తు చేశారు. సింగరేణి లాంటి సంస్థలను అభివృద్ధి చేయాలంటే ఎర్త్ యూనివర్సిటీ లాంటి విద్యా సంస్థలు అవసరం అని స్పష్టం చేశారు.

తమ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తూ మంచి పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల పంపిణి, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరలు వంటి సంక్షేమ కార్యక్రమాలలో ఏ కార్యక్రమం ప్రారంభించినా ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని తెలిపారు. మంచి పాలన ఉంటేనే ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రయోజనాలు ప్రజలకు అందుతాయని అన్నారు. అందుకే గ్రామాల్లో సర్పంచ్‌లు మంచోళ్లు ఉండాలి, మంత్రులతో కలిసి పనిచేసే వాళ్లు కావాలని ప్రజలకు సూచించారు. అభివృద్ధి కోసం మంచి సర్పంచ్‌లను ఎన్నుకోవాలని కోరుతూ, గ్రామాల్లో రాజకీయ కక్షలు మానండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. పదేళ్లపాటు అండగా నిలబడి తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెడదామని ముఖ్యమంత్రి తెలిపారు.

కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కొత్త కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. "ఓటు చోరీ" ప్రచారం నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి కొత్త కేసు నమోదు చేశారని ఆరోపించారు. టీ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేంద్రం అక్రమ కేసులను పెట్టడాన్ని ఖండిస్తూ తీర్మానం చేశామని తెలిపారు. వారిని కాపాడుకోవడానిక కాంగ్రెస్ సైనికులుగా ఎంత వరకు వెళ్లడానికైనా సిద్ధమని ప్రకటించారు. రాహుల్ గాంధీ చేపట్టిన "ఓట్ చోరీ ఉద్యమం" నుండి దృష్టి మరల్చడానికి నేషనల్ హెరాల్డ్ విషయంలో అక్రమ ఎఫ్ఐఆర్ లు బనాయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సోనియా, రాహుల్ గాంధీలపై "అక్రమ కేసు" నమోదును ఖండిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 'ఓటు చోరీ' ప్రచారాన్ని చేపట్టారు. (వారు) పార్లమెంటులో 'ఓటు చోరీ'పై చర్చ జరిపేందుకు ఇష్టపడటం లేదు. అందుకే ఓటు చోరీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి సోనియా, రాహుల్ గాంధీపై మళ్ళీ కేసులు వేశారు. బీహార్ ఎన్నికల్లో లోపాలపై చర్చను నివారించడానికి వారు నాలుగుఐదు రోజుల క్రితం సోనియా మరియు రాహుల్ గాంధీపై కొత్త కేసు దాఖలు చేశారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని నాయకులను, కార్యకర్తలను కోరారు. ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని. కోటి మందికి కోటి చీరలను ఆడబిడ్డలకు సారెగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షులదేనని అన్నారు. జిల్లా అధ్యక్షుడు అనేది గొప్ప బాధ్యత అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశశారు. డిసెంబర్‌లోగా గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరల పంపిణీ పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. మార్చి నెలలో పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 35 లక్షల చీరలను పంపిణీ చేయాలని అన్నారు.

# సమ్మిట్ అదిరిపోవాలి

- ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది
- ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు
- డిసెంబర్ 5వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశాలు
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీలను ఆహ్వానం
- ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు
- 4 వేల మందికిపైగా ప్రముఖులకు ఆహ్వానం
- తెలంగాణ స్టైల్లో అతిథులకు రాయల్ వెల్కమ్

**(మొదటిపేజీ తరువాయి)**

వేదిక ప్రాంగణంలోనే మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సహా వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక దిశానిర్దేశాలు చేశారు.

సమ్మిట్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్ల పనులను డిసెంబర్ 5వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే డిసెంబర్ 6వ తేదీన ఎటువంటి లోపాలు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించడానికి వీలుగా డ్రై రన్ కండక్ట్ చేయాలని సూచించారు. ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేయాలని, ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.

అలాగే విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి సమీక్షించారు. ముఖ్యంగా ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్ లకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, ఆతిథ్యం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు విలువైన సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా సమ్మిట్ విజయవంతం కావడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందో స్పష్టమవుతోంది.



'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. 4 వేల మందికిపైగా ప్రముఖులను ఆహ్వానిస్తోంది. అయితే దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీలను కూడా ఆహ్వానించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. మంగళవారం రాత్రే రాజధాని ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఖర్గే, రాహుల్ గాంధీలకు ఆహ్వానం పలికిన తర్వాత ఆయన డిసెంబర్ 3న మధ్యాహ్నం హైదరాబాద్ కు తిరిగి వస్తారని తెలుస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ శివార్లలోని 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలని ప్రతిపాదించింది. ఈ సదస్సులో భాగంగా 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు యోచిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. గ్లోబల్ సమిట్ అత్యంత విజయవంతం చేయటానికి కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ ఆర్థికవేత్తలు, క్రీడాకారులు, ప్రసార మాధ్యమాల ప్రముఖులు, దౌత్యవేత్తల ను మరియు వివిధ రంగాల కు చెందిన నిపుణుల ను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పలు రంగాలకు చెందిన 4,500 మంది ప్రతినిధులకు ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. వారిలో 1,000 మంది తమ రాకను ధృవీకరించారని ఒక సీనియర్ అధికారి వెల్లడించారు.

"తరలిరండి – ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి.." అన్న నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి.బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ , ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్ , పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్టు ఇప్పటికే సమాచారం పంపించారు. '2047 నాటికి వికసిత్ భారత్ జాతీయ వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం తయారు చేసింది. ఆర్థిక వృద్ధి, అన్ని రంగాల ప్రగతి, సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది.


ఈ లక్ష్యాలను.. ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..' అని ముఖ్యమంత్రి పేరిట సందేశంతో ఆహ్వాన లేఖలు పంపించారు. తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించడం, పెట్టుబడులకు గమ్యస్థానంగా రూపొందిన ఇక్కడి వాతావరణం, విధానాలు, స్పష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర అభివృద్ధి సాధన అంశాలను ఈ వేదికగా చాటి చెప్పాలని ప్రభుత్వం సంకల్పించింది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో డిసెంబర్ 9న తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు.

గ్లోబల్ సమ్మిట్ హాజరయ్యే ప్రముఖులకు, అతిథుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బాస్కెట్‌లను అందజేయనుంది. డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి కార్పొరేట్ ప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, పెట్టుబడిదారులు హాజరుకానున్నారు. వీరి కోసం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకంగా స్వాగతం పలకనుంది. హైదరాబాద్‌కు చేరుకున్న వెంటనే వారికి ఎప్పటికి గుర్తిండిపోయేలా సాంప్రదాయ కిట్లు, రుచికరమైన వంటకాలతో కూడిన ఫుడ్ బాస్కెట్లు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సదస్సుకు హాజరయ్యే అతిథులకు అందించే స్పెషల్ బాస్కెట్ లో పోచంపల్లి ఇక్కత్ , 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' లోగోతో కూడిన సావనీర్ కిట్లను అందించనున్నారు. పోచంపల్లి శాలువా, చేర్యాల మాస్క్ (పెయింటిగ్స్), హైదరాబాద్ అత్తర్, హైదరాబాద్ ముత్యాలతో చేసిన ఆభరణాలు ఇందులో ఉంటాయి. అదేవిధంగా ప్రత్యేక డిజైన్‌తో సిద్ధం చేసిన కల్చరల్ ఫుడ్ బాస్కెట్‌లో మహువ లడ్డులు, సకినాలు, అప్పాలు, బదామ్ కీ జాలి వంటి తెలంగాణ సాంప్రదాయ వంటకాలు ఉండనున్నాయి. ఈ సమిట్ ద్వారా తెలంగాణ కళలు, సంస్కృతి, వంటకాల ప్రత్యేకతను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పరీక్ష

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో సాంకేతికతను మరింత పెంచడానికి, ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో పారదర్శకత, వేగాన్ని తీసుకురావడానికి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ శాఖల్లోని కొన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా కంప్యూటర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నెం. 237ను జారీ చేసింది. ఈ నూతన నిబంధనతో ప్రభుత్వ ఉద్యోగుల్లో డిజిటల్ నైపుణ్యాలు మెరుగుపడతాయి. కొత్తగా జారీ చేసిన ఈ జీవో ప్రకారం.. ఉద్యోగులు కేవలం కంప్యూటర్ పరీక్షకు హాజరు కావడమే కాకుండా.. అందులో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలి. కంప్యూటర్ పరీక్షలో ఉత్తీర్ణతతో పాటు, ఆఫీసు ఆటోమేషన్ యంత్రాల నిర్వహణలో ప్రావీణ్యం కూడా తప్పనిసరి చేసింది. దీని ఉద్దేశం రోజువారీ కార్యకలాపాల్లో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడమే. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించని ఉద్యోగులను జాబ్ నుంచి తొలగించడం లేదా వేరే విభాగాలకు పంపించడం వంటి కఠిన చర్యలను ప్రభుత్వం తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ కొత్త నిబంధన ప్రధానంగా క్లరికల్, అడ్మినిస్ట్రేటివ్ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు వర్తిస్తుంది. జూనియర్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ కమ్ టైపిస్టులు, సీనియర్ స్టెనోగ్రాఫర్లు,



జూనియర్ స్టెనోగ్రాఫర్లు, యు.డి. టైపిస్టులు, టైపిస్టులు, ఎల్.డి. టైపిస్టులు వంటి కేటగిరీల ఉద్యోగులు ఈ డిపార్ట్‌మెంటల్ పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలి. కారుణ్య నియామకాలు వంటి వివిధ కారణాల వల్ల ఉద్యోగాలు పొందిన వారికి కంప్యూటర్ పరిజ్ఞానం తక్కువగా ఉండవచ్చు. ఈ పరీక్ష ద్వారా ఆయా ఉద్యోగులందరూ కంప్యూటర్ నాలెడ్జ్‌ను తప్పనిసరిగా పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఇది ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ల నిర్వహణ, డేటా ఎంట్రీ, కమ్యూనికేషన్ వంటి కీలక పనులను మరింత సమర్థవంతంగా.. తక్కువ సమయంలో పూర్తి చేయడానికి వీలు కల్పిస్తుంది. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం డిజిటల్ పరిపాలనను పటిష్టం చేయాలని భావిస్తుండటంతో.. ఉద్యోగుల సాంకేతిక సామర్థ్యం పెంచడం ఈ మార్పులో అత్యంత కీలకమైన భాగంగా చెప్పుకోవచ్చు. ఈ కేటగిరీల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటి నుంచే వీటిపై అవగాహన పెంచుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం గతంలో ఇప్పటికే డీఏలు, పీఆర్సీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించక వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం టీచర్లపై మరో పిడుగులాంటి వార్త వేసింది. క్రమశిక్షణ చర్యల పేరిట తీవ్రమైన నిర్ణయం తీసుకుంది. నెల రోజులు విధులకు గైర్హాజరైతే ప్రభుత్వ టీచర్ ఉద్యోగం ఉండదని తెలుస్తోంది. అనుమతి లేకుండా సెలవు పెడితే కఠిన నిర్ణయం తప్పదని హెచ్చరించింది. ముందస్తు సమాచారం లేకుండా.. అధికారికంగా సెలవుపత్రం ఇవ్వకుండా డుమ్మా కొడితే ఆ టీచర్లను తొలగిస్తామని విద్యాశాఖ సంచలన నిర్ణయం ప్రకటించింది. విధులకు నెల రోజులపాటు గైర్హాజరైతే వారిని శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించడం సంచలనం సృష్టిస్తోంది. ప్రభుత్వ టీచర్ల హాజరు విధానంపై సోమవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ సమీక్ష చేశారు. ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్), మధ్యాహ్న భోజనం అమలు వంటి వాటిపై డీఈఓలతో సమీక్షించిన ఆయన ఉపాధ్యాయుల హాజరు శాతంపై చర్చించారు. అనధికారిక గైర్హాజరు చేసే ఉపాధ్యాయులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై డీఈఓలతో కమిషనర్ చర్చించారు.

# నామినేషన్ల బరిలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి



గుజ్జుల శ్రీనివాసరావు

**అశ్వారావుపేట, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గ్రామపంచాయతీలో నేడు నామినేషన్ ప్రక్రియ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున గుజ్జుల శ్రీనువాసరావుని పార్టీ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి అభ్యర్థికి తమ మద్దతు తెలిపి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మండల సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే సామర్థ్యం గుజ్జుల శ్రీనివాసరావుకు ఉందని, అభివృద్ధి పథంలో మందలపల్లి గ్రామపంచాయతీ ముందుకు తీసుకెళ్లగల నాయకత్వం తనదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి, సాధారణ ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యమని, పార్టీ బలాన్ని మరింత పెంచే సమయం ఇదేనని ప్రస్తావించారు. మండల సీనియర్ నాయకులు సాయిల్ నర్సి తదుపరి మాట్లాడుతూ "గుజ్జుల శ్రీనివాసరావు ప్రజల మధ్య పెరిగిన నాయకుడు. సమస్యలపై ప్రత్యక్ష అవగాహన ఉన్న వ్యక్తి. పదవి కోసం కాదు, ప్రజల కోసం పనిచేసే అభ్యర్థి. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే సామర్థ్యం ఉన్న నాయకుడిని మనం ఎన్నుకున్నాం. అభివృద్ధి కోసం ఒకే తీర్మానం గుజ్జుల శ్రీనివాసరావును భారీ మెజారిటీతో గెలిపిద్దాం" అని తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని అభ్యర్థిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జుల శ్రీను మాట్లాడుతూ ప్రజాసేవలో నిరంతరం ముందుండి, ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా పనిచేస్తానని పట్టుదల వ్యక్తం చేశారు.

# అంతా ఢిల్లీ దయ

- కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో బ్రేక్‌ఫాస్ట్ డిప్లమసీ
- ఈ ఘటనలు తరచూ జరగడం సంచలనంగా మారింది
- ఇటీవలే కర్ణాటక సీఎం డిప్యూటీ సీఎంకు బ్రేక్ ఫాస్ట్
- తాజాగా సీఎం డిప్యూటీ సీఎంకు బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు
- లెక్క ప్రకారం సీఎం పగ్గాలను డీకే అందుకోవాల్సి ఉంది
- సీఎం పదవి కోసం ఇద్దరు నేతల మధ్య పోటీ ఉంది
- సీఎం పోస్టుపై సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు
- హైకమాండ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడే డీకేకి సీఎం పదవి

**విశాలభారతి, నేషనల్:**



కర్ణాటక రాష్ట్ర రాజకీయాల్లో 'బ్రేక్‌ఫాస్ట్ డిప్లమసీ' ఆసక్తికరంగా మారుతోంది. అందులోనూ కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వేళ ఈ బ్రేక్ ఫాస్ట్ డిప్లమసీలు తరచూ జరగడం సంచలనంగా మారింది. ఇటీవలే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు. తాజాగా సీఎం సిద్ధరామయ్యకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు. నిన్న మొన్నటి వరకు ఇద్దరి మధ్య రాజకీయపోరు నడిచింది. అంతేకాదు త్వరలోనే ఒప్పందం ప్రకారం సీఎం పగ్గాలను సైతం అందుకోవాల్సింది డీకే శివకుమార్. ఇలాంటి తరుణంలో ఇద్దరి మధ్య బ్రేక్ ఫాస్ట్ భేటీలు ఆసక్తికరంగా మారాయి.

కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్ధరామయ్య అల్పాహార విందుకు హాజరయ్యారు. డీకే శివకుమార్, ఆయన సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్‌లు సిద్ధరామయ్యకు సాదర స్వాగతం పలికి ఆహ్వానిచారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించి.. శాలువాతో సత్కరించారు. అనంతరం బ్రేక్ ఫాస్ట్ చేశారు.వాస్తవానికి డిసెంబర్ 8 నుంచి బెళగావిలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో వీరిద్దరూ భేటీ అవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.ఈ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు కేవలం తాము కలిసే ఉన్నామని తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవు అని చాటిచెప్పేందుకేనని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

ఇకపోతే సీఎం సిద్ధరామయ్యను తమ ఇంటికి బ్రేక్ ఫాస్ట్‌కు ఆహ్వానిస్తున్నట్లు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సిద్ధరామయ్యకు అత్యంత ఇష్టమైన 'నాటు కోడి' వంటకాలను ఈ విందులో ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు శివకుమార్ వెల్లడించారు.'కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మేమిద్దరం కలిసికట్టుగా కృషి చేస్తాం'అంటూ ట్వీట్ చేశారు. సీఎం పదవి కోసం ఇద్దరు నేతల మధ్య పోటీ ఉంది. ఒప్పందం ప్రకారం నవంబర్‌లోనే సీఎం కుర్చీని సిద్ధరామయ్య డీకే శివకుమార్‌కు అప్పగించాల్సి ఉంది. అయితే ఆయన ఇవ్వడం లేదు. ఇవ్వకుండా అధిష్టానంపై నెట్టి వేస్తున్నారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తాను కట్టుబడి ఉంటామని ప్రకటించారు.మరోవైపు డీకే శివకుమార్ సైతం అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని ప్రకటించారు.

ఇకపోతే గత కొంత కాలంగా కర్ణాటక సీఎం పోస్టుపై నెలకొన్న ఉత్కంఠపై సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. హైకమాండ్ ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడే డీకే శివకుమార్ సీఎం పదవి చేపడతారని వెల్లడించారు.'డీకే శివకుమార్ గతంలో నా ఇంటికి అల్పాహారం కోసం వచ్చారు. అందుకే నేను వారి ఆహ్వానం మేరకు ఈ రోజు అల్పాహారం కోసం వారి ఇంటికి వస్తానని చెప్పాను. మంగళవారం రావాలని ఆయన సూచించారు, అందుకే ఈ రోజు వచ్చి బ్రేక్‌ఫాస్ట్ చేశాం'అని సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఈ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు తెలిపారు.అలాగే రాబోయే పరిపాలన అంశాలు, రైతుల సమస్యలపై కూడా చర్చించినట్లు తెలిపారు. వచ్చే సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీజేపీ, జేడీ(ఎస్) పార్టీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని చూస్తున్నాయని... ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను వ్యతిరేకించాలని యోచిస్తున్నాయని మండిపడ్డారు.'మా ప్రభుత్వం రైతు అనుకూల ప్రభుత్వం . మొక్కజొన్న, చెరకు సంబంధిత సమస్యలపై కూడా మేము చర్చించాం. రైతులతో నేను మాట్లాడాను. ప్రభుత్వం ధరను నిర్ణయించింది' సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు.

ఇకపోతే నవంబర్ 29న సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానించారు. ఈ బ్రేక్ ఫాస్ట్‌కు సంబంధించి ఇరువురు సోషల్ మీడియా వేదికగా ఫోటోలను షేర్ చేశారు. ఈ భేటీలో పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.అయితే ఈ భేటీపై సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో తనకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు అని సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. భవిష్యత్‌లో కూడా భేదాభిప్రాయాలు ఉండబోవు అని చెప్పుకొచ్చారు. 2028లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. అంతకుముందు 'పార్టీ హైకమాండ్ నన్ను, డీకే శివకుమార్ను పిలిచి సమావేశం కావాలని కోరింది. అందుకే శనివారం అల్పాహారానికి రావాలని ఆయనను ఆహ్వానించాను. ఆయన వచ్చినప్పుడు సీఎం మార్పు అంశంపై చర్చిం. అయితే నా వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. పార్టీ హైకమాండ్ ఏమి చెబితే అది నేను, శివకుమార్ ఇద్దరమూ వింటాము. హైకమాండ్ పిలిస్తే ఢిల్లీ కూడా వెళ్తాను'అంటూ సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తాం

- తెలంగాణ ఫ్యూచర్ సిటీ నిధులు వ్యవహారం
- నిధులు ఇవ్వకపోతే బీజేపీని భూస్థాపితం చేస్తానన్న సీఎం
- ఈ వ్యాఖ్యలపై రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం
- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు
- కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని వివరించారు
- సీఎం హిందూ దేవుళ్లను కించపరుస్తున్నారని అన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వకపోతే బీజేపీని భూస్థాపితం చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. సీఎం రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ సమాజమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటి వరకు కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని వివరించిన రామచందర్‌రావు.. అసలు ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా సోనియా, రాహుల్ గాంధీల నేషనల్ హెరాల్డ్ కేసుపై మాట్లాడుతూ.. ఇంతవరకు ఆ భూముల లెక్కలు ఎవరికీ తెలియదని, సుప్రీంకోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని అన్నారు. డిజిటల్ ఇండియాలో అనేక మార్పులు జరుగుతున్నాయని, సంచార్ సాథీ కూడా డిజిటల్ ఇండియాలో భాగమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏ యాప్ తెచ్చినా ప్రజల సంక్షేమం కోసమేననీ, విపక్షాలు సంచార్ సాథీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. హిల్ట్ పాలసీ పేరుతో భారీ స్థాయిలో భూ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులను, హిందూ దేవుళ్లను కించపరుస్తూ వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని రామచందర్‌రావు ఖండించారు. కాంగ్రెస్ ముమ్మాటికీ మజ్లిస్ పార్టీకి కొమ్ముకాసే పార్టీ అని ముస్లిం అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం పార్టీ అని రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ నరనరాల్లో హిందూ ద్వేషం నింపుకుందని, బీఆర్ఎస్ సైతం గతంలో పలుమార్లు హిందూ దేవుళ్లను, హిందూ సంస్కృతిని కించపర్చిందన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ హిందుగాళ్లు బొందుగాళ్లు అంటూ హిందువులను అవహేళన చేశారని మండిపడ్డారు. తాము ఈ విషయాన్ని ముందే పసిగట్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ కానీ బీఆర్ఎస్ గెలిస్తే హిందువులు తలెత్తుకొని బయట తిరగలేని ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించినట్లు గుర్తుచేశారు. సీఎం వ్యాఖ్యలను చూశాక ఇదే నిజమని తేలిపోయింది. హిందువుల పట్ల, హిందూ దేవుళ్ళ పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ద్వేషం బట్టబయలైంది. హిందూ సమాజం ఇకనైనా ఆలోచించుకోవాలి. ఓట్ల కోసం చీలిపోయి విడివిడిగా ఉంటూ అవహేళనను, అవమానాన్ని దిగమింగుకుంటూ ఉంటారో ఏకమై హిందువుల సత్తాను చాటుతారో తేల్చుకోవాలన్నారు. బీజేపీ ఏనాడూ ఇతర మతాలను కించపరచలేదు. కించపరిచే ఉద్దేశం కూడా లేదని, అన్ని మతాలను గౌరవించే పార్టీ అని, ప్రధాని మోడీ ఆధ్వర్యంలో "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" దిశగా పని చేస్తోందన్నారు.

మరోవైపు బీజేపీ కూడా హిల్ట్ ను రాజకీయ వివాదంగా మార్చేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది. అంతటితో ఆగకుండా నేరుగా రాష్ట్ర గవర్నర్ ను కలిసి హిల్ట్ ముసుగులో అవకతవకలు జరగకుండా చూడాలని వనతి పత్రం సమర్పించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో టీ బీజేపీ నేతలు సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో భూముల విలువలు అధికమని, ఈ మధ్యకాలంలో కోకాపేట్ భూముల ధరలు ఎంత పలికాయో అందరికీ తెలుసని వారన్నారు. ప్రభుత్వం పాలసీ ముసుగులో 9వేలకు పైగా భూముల్ని రియల్ ఎస్టేట్ గా మార్చాలని ప్రయత్నిస్తోందని వారు ప్రధానంగా ఆరోపిస్తున్నారు. రియల్ ఎస్టేటర్లకు లబ్ధి చేకూర్చేందుకే హిల్ట్ పేరుతో కొత్త నాటకం ప్రారంభించారని బీజేపీ తీవ్రంగా ఆరోపిస్తోంది.

అయితే ప్రతిపక్షాల విమర్శల్ని ప్రభుత్వం తేలిగ్గా కొట్టిపారేస్తోంది. అభివృద్ధి పేరిట సర్కారు చేపట్టే ప్రతి పనికి ప్రతిపక్షాలు అడ్డుపుల్లలు వేసేలా ప్రవర్తించడం సాధారణంగా మారిపోయిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. హిల్ట్ వ్యవహారంలో 5 లక్షల కోట్లు కాదు కదా కనీసం 50వేల అవినీతికి కూడా అవకాశం లేదని, సర్కారు ఈ పాలసీని పారదర్శకంగా తీసుకొచ్చిందని అధికారపక్షం అంటోంది. గతంలో కంచగచ్చబౌలి సెంట్రల వర్సిటీకి సంబంధించి 400 ఎకరాల భూములు విషయంగా సర్కారు దూకుడుగా వ్యవహరించిందన్న విమర్శలు మూటగట్టుకుంది. అది చల్లారిందనేలోగా కొత్త అంశం రాజుకుంటోంది. మరి ఈ వివాదాన్ని రేవంత్ ఎలా డీల్ చేస్తారో అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# బీఆర్ఎస్ ఆందోళన పథం

- రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమైంది
- హిల్ట్ పాలసీని అడ్డుకోవాలని నిర్ణయించింది
- కేటీఆర్ నిజనిర్ధారణ బృందాలను నియమించారు
- విలువైన భూములను ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆరోపణ
- ప్రైవేట్ వ్యక్తులకు ఎలా ధారాదత్తం చేస్తారని మండిపడ్డారు
- భూ కుంభకోణంపై నిజ నిజాలను ప్రజలకు తెలియజేస్తాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. హైదరాబాద్ మహానగర పరిధిలో రూ. 5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దాన్ని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన 'నిజనిర్ధారణ బృందాలను' నియమించారు. దీనిలో భాగంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు.

బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల విలువైన భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టేందుకు, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు డిసెంబర్ 3, 4 తేదీల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తాయి. ఈ పర్యటనల లో బీఆర్ఎస్ నాయకులు స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకుని, వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని ప్లాన్ చేశారు. ఈ పర్యటనల్లో, పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేం చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాల డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును, ప్రభుత్వాలు అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టిన అంశాన్ని, వాటి అసలు ఉద్దేశాలను ఈ బృందాలు ప్రజలకు వివరించనున్నాయి. డిసెంబర్ 3, 4 తేదీలలో హిల్ట్ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు వివిధ ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. క్లస్టర్ 1లో మాజీ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్ మరియు మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించి స్కామ్ ఎలా జరుగుతుందో వివరించనున్నారు. క్లస్టర్ 2లో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్3కు సంబంధించి మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను సందర్శించి భూముల ధర, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రజలకు వివరిస్తారు.

ముఖ్యంగా క్లస్టర్ 4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.

# సరే.. చర్చిద్దాం..!

**విశాలభారతి, నేషనల్:**



'ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై చర్చ కోసం పార్లమెంట్ కార్యకలాపాలు పదేపదే వాయిదా పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్‌లో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు విపక్ష పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వెల్లడించారు. శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్షాలు 'ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. దీనితో పదేపదే పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీనితో ఈ ప్రతిష్టంభనను ముగించడానికి వివిధ పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించామని, అయితే ఈ చర్చలకు ఎటువంటి గడువును నిర్ణయించలేదని కిరణ్ రిజిజు లోక్‌సభలో చెప్పారు. 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై చర్చ చేయాలని విపక్షాలు నినాదాలు చేస్తున్న సమయంలో, కిరణ్ రిజిజు మాట్లాడుతూ, "ప్రభుత్వం ఏ అంశంపై అయినా చర్చించడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం వివిధ పార్టీల నాయకులను చర్చలకు ఆహ్వానించాం. కానీ కేవలం ఎస్ఐఆర్ అనే ఒక అంశంపై చర్చించడానికి పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించలేం. చిన్న చిన్న పార్టీలు కూడా తమకు అత్యంత ముఖ్యమైన అంశాలపై చర్చించాలని అనుకుంటున్నాయి. వాటికంటే ఎస్ఐఆర్‌పై చర్చ ఎక్కువేమీ కాదు" అని రిజిజు పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఘోరపరాజయం పాలైన కాంగ్రెస్‌ను కిరణ్ రిజిజు విమర్శిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "2 నుంచి 4 పార్టీలు పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం. కానీ ఓటమి వల్ల కలిగిన కోపాన్ని వెళ్లగక్కకూడదు. కానీ ఓడిన (కాంగ్రెస్) పార్టీ నేతలు ఇలా సభకు అంతరాయం కలిగిస్తూ, ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. దివంగత బీజేపీ నేత అటల్ బిహారీ వాజ్‌పేయీ కూడా ఎన్నికల్లో ఓడిపోయారు" అని రిజిజు అన్నారు. మరోవైపు, లోక్‌సభలో నిరసన తెలుపుతున్న సభ్యులను ఉద్దేశించి రిజిజు మాట్లాడుతూ, సభా మర్యాదను కాపాడాలని, చిన్న పార్టీల నేతలు చెప్పే సమస్యల గురించి కూడా వినాలని అన్నారు. "దయచేసి దేనికీ ఒక టైమ్‌లైన్ పెట్టకండి. నేను వివిధ రాజకీయ పార్టీల నేతలతో చర్చలు జరపబోతున్నాను. అవి అధికారికంగాగానీ, అనధికారికంగా కానీ కావచ్చు. ప్రతీదీ యాంత్రికంగా ఉండకూడదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మనం చర్చల్లో పాల్గొనాలి" అని రిజిజు అన్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌పై చర్చించాలని ఉభయసభల్లో నిరసనలు చేపట్టాయి. దీనితో రెండు సభలు పదే పదే వాయిదా పడుతూ వస్తున్నాయి. మంగళవారం ఇప్పటి వరకు లోక్‌సభ రెండు సార్లు, రాజ్యసభ ఒక్కసారి వాయిదా పడింది.

వాస్తవానికి పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి. మోదీ సర్కార్ ఈ సమావేశాల్లోనే 13 బిల్లులను ఆమోదించాలని భావిస్తోంది. వీటిలో ఒకటి ఆర్డినెన్స్ స్థానంలో ఉండగా, రెండింటిని లోక్‌సభ కమిటీ ఆమోదించింది. మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన రోజునే లోక్‌సభ సర్‌పై ప్ర తిపక్షాల ఆందోళన, గందరగోళం నడుమ, నిరసనల హోరు మధ్య వాయిదా పడింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని పావుగా వా డుకొంటోందని విపక్షాలు ఆరోపించాయి. ఇందు లో భాగంగానే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సర్‌తో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లకు గండికొడుతున్నారని విమర్శించారు. సభలో ముందుగా సర్‌పై చర్చకు విపక్షాలు పట్టుపట్టాయి. ఈ దశలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ లోగానే ఆర్థిక మం త్రి నిర్మలా సీతారామన్ మణిపూర్‌లో జిఎస్‌టి చ ట్టం అమలకు సరైన సవరణల బిల్లును విపక్షాల నిరసనల మధ్యనే ప్రవేశపెట్టారు. స్వల్పకాలిక నా మమాత్రపు చర్చ తరువాత బిల్లు ఆమోదం పొందిందని ప్రభుత్వం ప్రకటించింది. మణిపూర్ జిఎస్‌టి గురించి ఇంతకు ముందు ఉన్న ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లు

తీసుకువచ్చారు. మణిపూర్‌లో సుదీర్ఘ కాలంగా రాష్ట్రపతి పాలన ఉంది. దీనితో తగు శాసనం ఆమోదింపచేసే విస్తృత అధికారాలను కేంద్రం వినియోగించుకుంది. 15 సిట్టింగ్‌లతో ఖరారు అయిన శీతాకాల సమావేశాల ఆరంభం రోజునే తుపాన్ వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో సభ వాయిదాకు ముందే రెండుసార్లు వాయిదా పడింది. ఉదయం క్వశ్చన్ అవర్ సాగలేదు. సభ ప్రారంభం అయిన వెంటనే ప్రతిపక్షాలు సర్‌పై చర్చకు పట్టుపట్టాయి. ప్రభుత్వం ఇందుకు కుదరదనే రీతిలో వ్యవహరించింది. దీనితో సభ తొలిరోజే ప్రతిష్టంభనల స్థాయిలో మొదలైంది. జీరో అవర్‌కు సంబంధించిన 12 నిమిషాల వ్యవధిలోనే ఆర్థిక మంత్రి సీతారామన్ మూడు బిల్లులను ప్రవేశపెట్టారు.

నిర్ణీత బిల్లులను గట్టెక్కించుకోవాలనే ఆలోచన ప్రభుత్వం కనబర్చింది. 2025 2006 సంవత్సరానికి బడ్జెట్ నిధుల అనుబంధ పద్దులను కూడా ఆర్థిక మంత్రి ఈ దశలోనే సభలో ప్రవేశపెట్టారు. పొగాకు , పొగాకు ఉత్పత్తులపై లెవి ఎక్సైజ్ సుంకానికి సంబంధించిన రెండు బిల్లులను , పాన్ మసాలాపై నూతన సెస్సుకు సంబంధించిన బిల్లును కూడా తీసుకువచ్చారు. వీటిని సెంట్రల్ ఎక్సైస్ సవరణల బిల్లు 2025, ఆహార భద్రత, జాతీయ భద్రతా సెస్ బిల్లు 2025గా తీసుకువచ్చారు. దేశంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో సర్ ప్రక్రియను ప్రతిపక్షాలు ప్రత్యేకించి డిఎంకె, కాంగ్రెస్, టిఎంసిలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రక్రియతో పౌరులలో అభద్రతాభావం నెలకొంటోందని, నిజమైన ఓటరుకు అన్యాయం జరుగుతోందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ క్రమంలోనే బిజెపి ఏకంగా ఎన్నికల సంఘం ద్వారానే ఓట్ల చోరీకి పాల్పడిందని ఘాటుగా చెపుతూ వచ్చారు. అయితే అన్ని నియమ నిబంధనలకు అనుగుణంగానే సర్ ప్రక్రియ జరుగుతోంది. దీని వల్ల నిజానికి సరైన ఓటరుకు జాబితాల్లో స్థానం పదిలం అవుతోందని, అభ్యంతరాలు తెలియచేసుకునేందుకు అవసరం అయిన ఏర్పాట్లు జరిగాయని, వీటిని సద్వినియోగం చేసుకోవల్సిన బాధ్యత పౌరులది, వారి తరఫున పార్టీల ప్రతినిధులది అని ఎన్నికల సంఘం చెపుతోంది.

# తెలంగాణ అగ్రగామిగా ఎదుగుతుంది

- పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో పని చేస్తున్నాం
- సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేస్తాం
- డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతుంది: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డిలతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెంలో నెలకొల్పిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.గతంలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందల ఎకరాల భూమి రైతులు ఇస్తే స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఉపాధి లభించడంతో మొట్టమొదటిసారి తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడింది పాల్వంచ ప్రాంతంలోనని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఈ ప్రాంతం అందించిందని అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఈ విశ్వ విద్యాలయానికి పెట్టుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి చెందడానికి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీ అమలు చేశారని, ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప విశ్వ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆనాటి ప్రధానమంత్రినెహ్రూ ప్రారంభించినవి అని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేస్తుందని, భూమి పరిసరాలు, భూమి లోపల ఉన్న ఖనిజాల గురించి విశ్వవిద్యాలయంలో పరిశోధనలు జరుగుతాయని, ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విద్యాలయంలకు నేడు తొలి అడుగు వేసామని అన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి అవసరమైన వసతులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వినూత్న విశ్వవిద్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేటాయించి నందుకు ప్రజల తరపున సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు, విద్యుత్ కేంద్రం రావాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అదనంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విద్యా చందన, వేణుగోపాల్, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వరికల రమేష్**



**కోదాడ, విశాలభారతి:** మునగాల మండలం రేపాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వరికల రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పంచాయితీగా తీర్చి దిద్దుతానని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాగిరెడ్డి నర్సిరెడ్డి, రేపాల గ్రామం మాజీ ఎంపీటీసీ సోమపంగు మోహన్, మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో సోమవారం రాత్రి మహాపడి పూజామహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన తుమ్మల యాదిరెడ్డి ఉమా దంపతులు ఆయన కుమారులు కత్తిస్వామి తుమ్మల వెంకట్ రెడ్డి రజిత,కన్నెస్వామి తుమ్మల మహిపాల్ రెడ్డి సాయిసింధు దంపతులు తమ ఇంటి వద్ద సమీపంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో గురుస్వామి నేలంటి వెంకటరమణ (అయ్యప్ప) ఆధ్వర్యంలో సాగర్ గురుస్వామి చేతులమీదుగా జరిగిన ఈ పడిపూజకు మండలంలోని సమీప గ్రామాల నుంచి మాలధరించిన స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈసందర్భంగా విఘ్నేశ్వర, కుమారస్వామి, పదునెట్టాంబడి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.18 రకాల అభిషేకాలు, 36 రకాల కలశపూజలు,నైవేద్యం, మహాహారతితో పాటు మహాపడిని వెలిగించారు.స్వాములు ఆలపించిన అయ్యప్ప పాటలు, సంకీర్తనలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్వాముల శరణు ఘోషతో పిట్టంపల్లి భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోలంపల్లికుటుంబరావు



**కోదాడ, విశాలభారతి:** కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోలంపల్లి కుటుంబరావు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రెడ్లకుంట గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఊరేగింపుగా బయలుదేరి కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను సమర్పించి ఆయన మాట్లాడారు. తనను బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగవరపు లక్ష్మణరావు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాదరావు, మాజీ సర్పంచ్‌లు మరియమ్మ, నెట్టెం జగన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో గంగవరపు లక్ష్మణరావు తన సొంత స్థలాన్ని నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీకి అందించారని తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేశారనీ తెలిపారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతర ప్రయత్నం చేస్తానని వెల్లడించారు. నామినేషన్ దాఖలు సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. గ్రామంలో రాజకీయ ఉత్సాహం నెలకొనడంతో రెడ్లకుంటలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.

## ద్వారకుంటలో టిడిపి, బిఆర్ఎస్ కలిసి పోటీ

**పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్**



**కోదాడ, విశాలభారతి:** కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో టిడిపి, బిఆర్ఎస్ కలిసి స్థానిక ఎన్నికల బరిలో ఉన్నట్లు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపిలో 50 కుటుంబాలు చేరినట్లు వచ్చిన పలు పత్రికల్లో ఆ వార్తలను పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వారు మంగళవారం మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, టిడిపి ఇరువురి వర్గాలు కలిసి పోటీ చేయుటకు నిర్ణయించుకున్నట్లు వారు అన్నారు. బిఆర్ఎస్ నుండి టిడిపిలో చేరిన చౌడం వెంకట్రామయ్యను సర్పంచ్ అభ్యర్థిగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఏడు వార్డులలో టిఆర్ఎస్, ఐదు వార్డులలో టిడిపి, పోటీ చేస్తున్నట్లు, ఉపసర్పంచ్, ఎంపీటీసీ బిఆర్ఎస్ కు ఇచ్చే విధంగా టిడిపి నాయకుల సమక్షంలో మాట్లాడినట్లు ఏ ఒక్క కుటుంబం కూడా బిఆర్ఎస్ పార్టీని వీడి టిడిపి పార్టీలో చేరలేదనీ తెలిపారు.

## ఈదులకుంట తండా సర్పంచ్ అభ్యర్థిగా రజిని నామినేషన్



**తొర్రూరు, విశాలభారతి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండవ విడత నామినేషన్ల సందర్భంగా మండలంలోని ఈదులకుంట తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ రజిని వెంకన్న మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు.అనంతరం రజిని మాట్లాడుతూ టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాతి మడుగులో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



- ఆరిపాక సతీష్ ఆచార్యుల స్వగృహంలో 18 మెట్ల పడి పూజ ఆధ్యాత్మిక వైభవం
- శివ, ఆంజనేయ, అయ్యప్ప గురుస్వాముల సంయుక్త సేవలతో భక్తి చైతన్యం

**కురవి, విశాలభారతి:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం (విలేజ్) గుండ్రాతి మడుగు గ్రామంలో సోమవారం రాత్రి భక్తుల సందోహంతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆరిపాక సతీష్ ఆచార్యుల స్వగృహంలో నిర్వహించిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి శివ స్వామి గురు స్వాములు, ఆంజనేయ స్వామి గురు స్వాములు, అయ్యప్ప స్వామి గురు స్వాములు సహా పలువురు భక్తస్వాములు విచ్చేసి తమ సేవలను సమర్పించారు. ప్రత్యేకంగా పెద్దతండా శ్రీ రామ మందిర ప్రధాన అర్చకులు అయ్యప్ప కన్నయ్య స్వామి ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి పుష్పాలతో, పవిత్ర అలంకారాలతో శోభాయమాన పరచగా, భజనలు, కోలాటాలు, వేదమంత్రాల నడుమ కార్యక్రమం మరింత ఘనంగా సాగింది. అనంతరం పవిత్రమైన 18 మెట్ల పడి పూజను సతీష్ ఆచార్యులు భక్తిశ్రద్ధలతో వెలిగించగా, శరణుఘోషలు మార్మోగి ఆ ప్రాంగణం పవిత్రతతో నిండిపోయింది. కార్యక్రమానికి విచ్చేసిన స్వాములందరికీ అల్పాహారాన్ని ప్రేమపూర్వకంగా వడ్డించారు. భక్తులు తమ ఆరోగ్యం, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్య సంపదల కోసం స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సతీష్ ఆచార్యులు మాట్లాడుతూ "అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ఈ మహా పడి పూజ విజయవంతమైంది. భక్తులు చూపిన ప్రేమ, సేవలు మా కుటుంబానికి వరములాంటివి" అని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ భక్తజనుల విశేష పాల్గొనలతో ఈ మహాపూజ అత్యంత విజయవంతంగా ముగిసింది.

## హోటళ్లు, లాడ్జీలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కీలక ఆదేశాలు





**భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు**

**కూకట్ పల్లి, విశాలభారతి:**

ప్రజా భద్రతను పెంపొందించడం, చట్టపరమైన నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్‌లోని హోటళ్లు, లాడ్జిల యజమానులు, నిర్వాహకులు, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి హోటల్ యాజమాన్యాలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం తప్పనిసరి అని ఏసీపీ నరేష్ రెడ్డి నొక్కి చెప్పారు. అనంతరం ఏసీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.. అతిథుల వివరాలు (విసిటర్, గెస్ట్ రిజిస్టర్) పక్కాగా నమోదు చేసి, వాటిని రోజువారీగా స్థానిక పోలీసులకు సమర్పించాలి. అతిథుల నుంచి చెల్లుబాటు అయ్యే గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను సేకరించాలిని. తగినంత బ్యాకప్‌తో కూడిన పటిష్టమైన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. మైనర్లకు రూమ్ కేటాయించటం పై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. హోటల్ ప్రాంగణంలో ఏవైనా పెద్ద కార్యక్రమాలు, సమావేశాలు లేదా శిక్షణా తరగతులు నిర్వహించాలంటే పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి తగిన అనుమతి తీసుకోవాలన్నారు. పటిష్టమైన సెక్యూరిటీ స్కానర్లు, శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డుల వ్యవస్థతో కూడిన తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటళ్లు, లాడ్జిల ప్రాంగణంలో వ్యభిచారం లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో సహా ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని ఏసీపీ నరేష్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. "ప్రజా భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా నిర్లక్ష్యం లేదా ఉల్లంఘన జరిగినట్లయితే,సంబంధిత యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.అన్ని సంస్థలు చట్టానికి అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేయాలి అని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా అన్ని సంస్థలు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని, తద్వారా డివిజన్ పరిధిలో సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించాలని బాలానగర్ పోలీసులు కోరుతున్నారు.

## ముల్లంగి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా షేక్ సల్మాన్



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలం, ముల్లంగి గ్రామం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా షేక్ సల్మాన్సలపంచాయతీగ్రామపంచాయతీనామినేషన్ వేయడం జరిగినది, మాక్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించిన అనంతరం షేక్ సల్మాన్ మాట్లాడుతూ జనరల్ స్థానంలో నాకు ఈ అవకాశం కల్పించినందుకు గ్రామశాఖ కాంగ్రె పార్టీ నాయకులు కార్యకర్తలు నన్ను ఆదరించి అండదండలు అందిస్తారనీ కాంగ్రెస్ పార్టీకార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ ముల్లంగి గ్రామ సర్పంచి అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నా గెలుపు కోసం అందరూ సహకరించి రాజకీయ పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు సహకరించి నా గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి నియోజకవర్గ.. మాక్లూరు మండల సొసైటీ చైర్మన్ బోరోల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మాక్లూర్ మండల అధ్యక్షుడు డాక్టర్ రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు .

## గంగార మందగ సర్పంచ్ అభ్యర్థిగా రేణుక పోతన్న నామినేషన్



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలం, గంగార మందగ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాల్ వార్ రేణుక పోతన్న పంచాయతీ గ్రామపంచాయతీనామినేషన్ వేయడం జరిగినది, మాదాపూర్ పంచాయతీ కార్యాలయంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించిన అనంతరం కాల వారి రేణుక పోతన్న మాట్లాడుతూ మల్ల బిసి స్థానంలో నాకు ఈ అవకాశం కల్పించినందుకు గ్రామశాఖ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నన్ను ఆదరించి అండదండలు అందిస్తారనీ టిఆర్ఎస్ పార్టీకార్యకర్తగా గంగర మంద గ్రామ సర్పంచి అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చి టిఆర్ఎస్ అభ్యర్థిగా నా గెలుపు కోసం అందరూ సహకరించి రాజకీయ బి ఆర్ ఎస్ పార్టీలకతీతంగా గ్రామ ప్రజలు సహకరించి నా గెలుపు కోసం కృషి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.. జీవన్ రెడ్డి గంగరమంద టిఆర్ఎస్ గ్రామ శాఖప్రసాద్ మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ అణువు గంగాధర్ నీరజ్ రాజు టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు .

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



**తిరుమలగిరి, విశాలభారతి:** గ్రామ పంచాయితీ ఎన్నికలని పకడ్బందీగా నిర్వహించాలని , ఇందుకోసం నియమావళిని అవగాహన చేసుకుని ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని ఎంపీ డి ఓ లాజర్ తెలిపినారు. తిరుమలగిరి మండలం మోడల్ స్కూల్ ఆనంతారం నందు ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్ , మాస్టర్ ట్రైనర్లు కే. అశోక్ రెడ్డి , పి సైదులు , కే సత్యనారాయణ రెడ్డి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ పిలుపు**

**సూర్యాపేట, విశాలభారతి:** ఐఎంఏ ట్రస్ట్, ఐఎంఏ సంయుక్తంగా ఈనెల 7వ తేదీన జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వినూత్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యందు నిర్వహించే ఉచిత న్యూరో, గ్యాస్ట్రో స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని అనేక రుగ్మతలతో బాధపడుతున్న పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం వినూత్న హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో 30 ఏళ్లలో 300కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని అదే తరహాలో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడేలా నిర్వహించే ఈ శిబిరానికి ఈనెల 5, 6 తేదీలలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మలబద్ధకం, నరాల బలహీనత, రక్తహీనత, కామెర్లు, ఉదరకోశం, వివిధ వ్యాధులతో బాధపడే వారికి వేల రూపాయల ఖర్చు అయ్యే వివిధ రకాల స్కానింగ్ లు ఉచితంగా చేయబడునని తెలిపారు. త్వరలో క్యాన్సర్ రాకుండా ఉండేందుకు క్యాన్సర్ డిటెక్షన్ క్యాంప్ ను కూడా 9 నుంచి 14 సంవత్సరాల బాలికలకు గర్భకోశ వ్యాధులు రాకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆనంద్ దాండ్గే, కార్యదర్శి డాక్టర్ రమేష్ నాయక్, ఐఎంఏ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ రామ కృష్ణ, వినూత్న హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రిజ్వాన్ మహమ్మద్, డాక్టర్ వి.ఉదయ్, హాస్పిటల్ మేనేజ్మెంట్ మధుకర్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌తో తెలంగాణ బ్రాండ్ విశ్వవ్యాప్తం కావాలి

**రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**రంగారెడ్డి, విశాలభారతి:**

తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు ఉండాలని,ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్లోబల్ సమ్మిట్ వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని, ఎక్కడ పనులను పెండింగులో పెట్టకుండా వేగవంతగా పూర్తి చేయాలని, 6వ తేదీన డ్రై రన్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై సమీక్షించారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులకు సూచించారు.



ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు, ప్రోటోకాల్ సెక్రెటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమవతి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, విశాలభారతి:** ఈరోజు రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతిపేట చౌరస్తాలో పురతన బాలబడి వద్ద అభివృద్ధి పనులలో భాగంగా నూతన కమిటీ హల్ కోసం అదే విధంగా ప్రేమవతి పేట్ నూతన రజక సంఘం కమ్యూనిటీ హాల్ కోసం రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు పార్టీ నాయకులతో కలిసి కాలనీ లో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాలబడి వద్ద రేపటినుంచి నూతన కమిటీ హల్ పనులు ప్రారంభం అవుతాయాన్ని కాలనీవాసులకు తెలియజేయడం జరిగింది. అదే విధంగా రజక సంఘం కమ్యూనిటీ హాల్ కు సంబంధించి త్వరగా ప్రాధిపదనలు ఈ సందర్భంగా కార్పొరేటర్ కి కాలనీ వాసులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, సురేష్ ముదిరాజ్, రఘు ముదిరాజ్, E. రవి చక్రధర్, జగన్ కృష్ణ, తలారి చిన్న, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్, ఎన్ను శంకర్ రెడ్డి జిహెచ్ఎంసి ఏఈ నర్సింహా మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ అదే విధంగా రజక సంఘం కమిటీ సభ్యులు, ప్రేమవతి పేట్ కమిటీ సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


## నూతన డిఎస్పి శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం



**కోదాడ, విశాలభారతి:** కోదాడ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని కోదాడ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డిఎస్పీ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం 24గం, లు అందుబాటులోనే ఉంటానని. ఏదైనా ఆపద వస్తే, అవసరమైతే అర్ధరాత్రి కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు కోదాడ పట్టణం పద్మశాలి సంఘం అధ్యక్షుడు గొర్రె రాజేష్, తెలంగాణ రాష్ట్రం పద్మశాలి సంఘం కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, నియోజకవర్గ అధ్యక్షుడు కొంగరి నరసింహారావు, మాజీ పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ గోలి నాగరాజు, ప్రధాన కార్యదర్శి పిండిప్రోలు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఆనంద్ వెంకట్రావు, కోశాధికారి పంతంగి నరేష్, సహాయ కార్యదర్శి చెరుకుపల్లి మట్టయ్య, కమిటీ సభ్యులు ఎలగందుల రాఘవయ్య, నక్క గోపి, బుద్ధవరపు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ల సమస్యల పరిష్కారించాలి

**బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**



**మేడిపల్లి, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కీలక రహదారులపై నిలిచిపోయిన విద్యుత్ లైన్ల పనులు, తరచూ వస్తున్న సమస్యల పరిష్కారంపై టీజీఎస్ పీడీసీఎల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లతో ప్రతినిధుల బృందం మంగళవారం హబ్సిగూడ డివిజన్ పీడీసీఎల్ ఎస్ఈ వెంకన్నను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ బంగారు మైసమ్మ దేవాలయం నుంచి చెంగిచర్ల రోడ్ వరకూ ఉన్న విద్యుత్ లైన్ల ఎత్తు, మార్పులు, స్తంభాల మార్పిడి వంటి అంశాలతో పాటు అంబేద్కర్ విగ్రహం నుంచి చిలుకనగర్ రోడ్ వరకు విద్యుత్ లైన్ల పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యం చేస్తున్నారని తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**రంగారెడ్డి, విశాలభారతి:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. మంగళవారం మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ చేపట్టారు.జిల్లాలో రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల సర్పంచ్, 4668 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతోపాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, నోడల్ అధికారి శ్రీలక్ష్మి, నోడల్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి



**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్, విశాలభారతి:**

జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మోమిన్‌పేట్ మరియు నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ల ఆవరణలను, స్టేషన్‌లోని రికార్డులను, రిసెప్షన్, వివిధ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోమిన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, ఎంపిడిఓ కార్యాలయంలోని డిఆర్‌సి కేంద్రాన్ని సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. తదనంతరం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి, ఆ పరిధిలోని ఏక్మామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా తమకు కేటాయించిన పోలింగ్ లొకేషన్ల యొక్క భౌగోళిక పరిస్థితులు, గత ఎన్నికల చరిత్ర, మరియు అక్కడ ఉన్న సున్నితమైన అంశాల గురించి ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖతోపాటు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, టీమ్ వర్క్ తో పని చేయాలని, ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

## నియామక పత్రాలు అందుకున్న డీసీసీ అధ్యక్షులు




**విశాలభారతి, వరంగల్:**

కాంగ్రెస్ నూతన జిల్లా అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన నేతలు హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆర్డర్ కాపీలను అందుకున్నారు. మంగళవారం జరిగిన సమావేశం అనంతరం ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.. జిల్లా నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయుబ్, హన్మకొండ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



- **బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లు ఆమోదించాలి**
- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**విశాలభారతి, స్టేషన్ ఘనపూర్:**

తమపై వచ్చే ఆరోపణల నుండి ప్రజలను మరల్చడానికే హరీష్‌రావు, కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. చిల్పూర్ మండలం పల్లగుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందల ఎకరాల భూములు, వందల కోట్ల ఫాం హౌస్‌లు ఉన్నాయని.. కావాలనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ అంచనాలను 1100 కోట్ల నుండి 1700 కోట్లకు పెంచారాని కవిత చేస్తున్న ఆరోపణలకు హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు ఆధారాలు లేని ఆరోపణలు చేయడంలో దిట్ట అని మండిపడ్డారు. కవిత ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు అందరూ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ఇష్టం లేదని విమర్శించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి బిల్లును కేంద్రానికి పంపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామాల అభివృద్ధి కుంటు పడుతుందని.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులు తీసుకువచ్చానని అన్నారు. పనిచేయని వారు, పనికిరాని వారు చాలా మాటలు మాట్లాడుతున్నారని, పంచాయతీ ఎన్నికల తర్వాత నియోజకవర్గ అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్న నియోజకవర్గానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట అవశేషాలు కాల్చటం పర్యావరణానికి ముప్పు

- **ఏడిఏ తాతారావు**
- **వరి గడ్డిని కలయదున్నాలి**
- **ఆదర్శ రైతు గాదే నర్సిరెడ్డి**



**బూర్గంపాడు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి లో అగ్రికల్చర్ అధికారులు సేంద్రియ వ్యవసాయం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు రైతులతో మాట్లాడుతూ రైతులు విత్తిన వరి ధాన్యాన్ని సేకరించాక మిగిలిన వరి కొయ్యలను రైతులు అవగాహన లోపంతో కాల్చడం కారణంగా ప్రమాదకరమైన విషవాయువులు వ్యాపించి వాతావరణ కాలుష్యం కారణంగా మానవాళి మనుగడపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు. వరి కొయ్యలు కలయ దున్నటం వల్ల సేంద్రీయ కార్బన్ ఏర్పడి పంటకు కావలసిన పోషకాలను మెండుగా అందించి రైతుకు అధిక దిగుబడులు సాధించుటకు తోడ్పడుతుందని వ్యాఖ్యానించారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతి పాటించినట్లయితే వానపాములు,ఎండ్రకాయలు బాగా ఉత్పత్తి చెంది రైతుకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్క రైతు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయంపై ముగ్గు చూపాలని సూచించారు. అనంతరం ఆదర్శ రైతు గాదే నర్సిరెడ్డి,ఉత్తమ రైతు కైపు సుబ్బరామిరెడ్డి తోటి రైతులకు సేంద్రీయ వ్యవసాయ సాగుపై పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఏఈఓ వైష్ణవి, సొసైటీ డైరెక్టర్ అనిత తదితర రైతులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో జీవిత ఖైదు



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నం.102/2020 (SC No. 478/2020) కేసులో మంగళవారం (02122025) విచారణ పూర్తయ్యింది. 366, 377 IPC సెక్షన్లు, పోక్సో చట్టం సెక్షన్ 5 r/w 6 కింద విచారణకు వచ్చిన ఈ కేసులో ఎల్.బి.నగర్‌లోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎం.కె. పద్మావతి తీర్పును ప్రకటించారు. నిందితుడి వివరాలు తంగిరాల అంజి రెడ్డి (29), తండ్రి కోటి రెడ్డి, వృత్తి ఆటోనగర్ కోల్డ్ స్టోరేజ్‌లో లేబర్, నివాసం శ్రీనివాస హాస్పిటల్ వెనుక, కుమ్మరి బస్తీ, హయత్‌నగర్ నందు నివాసం ఉండేవాడు అని స్వగృహం ఆర్.ఆర్ జిల్లా తాలకొండపల్లి మండలం, చంద్రదాన గ్రామానికి చెందినవాడు. న్యాయస్థానం నిందితుడికి జీవిత ఖైదు విధించింది. అదనంగా రూ.25,000 జరిమానా విధించింది. బాధితురాలికి రూ.5,00,000 పరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన అధికారులు సీఐపి కె. సతీష్‌కుమార్ (ప్రస్తుతం ఇంటెలిజెన్స్),ఇన్స్పెక్టర్ ఎం. సురేందర్ (ప్రస్తుతం బోరబండ పి.ఎస్) అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎస్. శోభ రాణి, కె. సత్యనారాయణ సీడోస్ హెచ్‌సి 3729 బి. రాజ్ మోహన్, హెచ్‌సి 2861 ఆర్. చందర్,పి.సి 9724 ఎస్. వినోద్, బ్రీఫింగ్ ఆఫీసర్ పి. శోభ లయసన్ ఆఫీసర్ హెచ్‌సి జి. మహేందర్ ఈ కేసులో అధికారులు సమన్వయం, కృషి, నిరంతర పర్యవేక్షణ వలన నిందితుడికి శిక్ష పడేలా చేయగలిగామని హయత్‌నగర్ పి.ఎస్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ తెలిపారు. మహిళలు, చిన్నారులపై లైంగిక నేరాలకు రాచకొండ కమిషనరేట్ జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బాలలపై నేరాలకు పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వరకు శిక్ష పడుతుంది. ఇలాంటి ఘోర నేరాలు చేసే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేరు. మహిళలు, చిన్నారుల భద్రత మా అత్యున్నత ప్రాధాన్యత. ఇలాంటి నేరాలు జరిగితే తక్షణ చర్యలు, అరెస్టులు, ఫాస్ట్ ట్రాక్ ట్రయల్స్ జరుగుతాయి అని ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ హెచ్చరించారు.

## బైకు ఢీకొని మహిళకు గాయాలు



**రాజేంద్ర నగర్, విశాలభారతి:** బైకు ఢీకొనడంతో మహిళకు గాయాలైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి కొత్త తండా కు చెందిన వంకోఢవత్ లక్ష్మి గచ్చిబౌలి టోల్ ప్లాజాలో హౌస్ కీపింగ్ పని చేస్తున్నది. ఆమె మంగళవారం ఉదయం గ్రామం నుంచి నడుచుకుంటూ వస్తుంది. మంగళవారం ఉదయం పెద్దషాపూర్ చెక్ పోస్ట్ వద్ద శంషాబాద్ వైపు వెళ్లేందుకు బస్సు ఎక్కుదామని రోడ్డు దాటుతుండగా షాద్ నగర్ వైపు నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్న బైకు ఆమెను అతివేగంగా ఢీకొనడంతో తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమె భర్త రవికి సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ఆమెను చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రికి తరలించాడు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## గ్లోబల్ సమ్మిట్ వేదికను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



**గండిపేట్, విశాలభారతి:** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నిర్వహించబోయే గ్లోబల్ సమ్మిట్ ను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. స్థానికంగా ఫ్యూచర్ సిటీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8, 9 వ తేదిల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ సమావేశ ప్రాంగణాన్ని కమిషనర్ పరిశీలించి సిబ్బందితో అవసరమగు పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి, ఆమన్ గల్ మున్సిపల్ కమీషనర్ ఎం.శంకర్, ఐఎస్ఐ జీ.వెంకట్ రెడ్డి, శానిటరి జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి

**బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి**



**గండిపేట్, విశాలభారతి :** రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గంధంగూడ, బైరాగిగూడలో పలు కాలనీలలో రూ.98.5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ వర్క్స్ నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే సహకారం తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెటింగ్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిర్యానీ హోటల్ ప్రారంభోత్సవం

**పాల్గొన్న దేవరపల్లి సత్తిరెడ్డి మాజీ ఎంపిటిసి**

**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని హైవే 65కు అనుకొని పిట్టంపల్లి రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన బిర్యాని హోటల్ ను మాజీ ఎంపిటిసి దేవరపల్లి సత్తిరెడ్డి ప్రారంభించారు. తదనంతరం హోటల్ యజమాని అయినా మెట్టు సింహాద్రి కి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మెట్టు పరమేష్‌యాదవ్, టిఆర్ఎస్ పార్టీ చిట్యాల మండలం యువజన సంఘం అధ్యక్షులు తుమ్మల నాగరాజు రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మేడి రాజకుమార్, మెట్టు కిరణ్ యాదవ్,సిద్ధంగా ఉపేందర్ గౌడ్,మెట్టు నరసింహ యాదవ్,బతరాజు సత్తయ్య, మెట్టు లింగస్వామి,మెట్టు బలరాములు తదితరులు పాల్గొన్నారు.



విశాల భారతి





ఇప్పుడు ప్రపంచమే ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న అవైటెడ్ హాలీవుడ్ చిత్రమే 'అవతార్ – ది ఫైర్ ఆండ్ యాష్'. దర్శకుడు జేమ్స్ కేమెరూన్ తెరకెక్కించిన ఈ విజువల్ వండర్ అవతార్ ఫ్రాంచైజ్ నుంచి మూడో సినిమాగా రాబోతుంది. ఇక ఈ ఎపిక్ విజువల్ ట్రీట్ ఈ డిసెంబర్ నెలలో ఒకో తేదీన ఒకో దేశంలో విడుదల కాబోతుండగా ఈ ఒక్క సినిమా కోసమే కాకుండా ప్రపంచ ఆడియెన్స్ ఎదురు చూస్తున్న మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ల నుంచి క్రేజీ ట్రీట్ లు రెడీగా ఉన్నట్టు తెలుస్తుంది.ఈ సినిమా థియేటర్స్ లో క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కిస్తున్న భారీ సినిమా 'ఒడెస్సి' అలాగే అవెంజర్స్ ఫ్రాంచైజ్ నుంచి సెన్సేషనల్ హైప్ ఉన్న "అవెంజర్స్ – డూమ్స్ డే" ట్రైలర్ ఇక మూడో ట్రైలర్ గా జేమ్స్ కేమెరూన్ లానే మరో టాప్ దర్శకుడు స్టీవెన్ స్పీల్ బర్గ్ తెరకెక్కిస్తున్న 'యూ ఎఫ్ ఓ' సినిమాల ట్రైలర్ లు మూడు ప్లే కానున్నాయట ఇది మాత్రం సినిమా లవర్స్ కి అవతార్ 3 థియేటర్స్ లో పెద్ద పండుగే అని చెప్పాల్సిందే. మరి ఇండియాలో కూడా ఇవి వస్తాయో లేదో అనేది చూడాల్సిందే.

# 'అవతార్ 3'తో పండుగ..

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.